ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 05.04.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోది శ్రీలంక పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధానమంత్రి అనుర దిస్సనాయకేతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.
2. భారత్ ను ప్రపంచంలో అతి పెద్ద సముద్ర శక్తిగా మార్చేందుకు యువజనులు కీలక కృషి చేయాలనీ నౌకాయన మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు.
3. సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానం చోదక శక్తిగా భారత్ భౌగోళిక వేదికపై నాయకత్వ పాత్ర పోషిస్తోందని వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ అన్నారు.
4. IPL T20 Cricketలో ఈరోజు జరిగే మ్యాచ్ లలో Chennai Super Kings, Delhi Capitalsతోనూ, Rajasthan Royals Punjab Kings తోనూ తలపడతారు.

**PM SRILANKA:**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మూడు రోజుల పర్యటన నిమిత్తం నిన్న రాత్రి శ్రీలంకలోని కొలంబో చేరుకున్నారు. ఇంధన , వాణిజ్య అనుసంధానం , డిజిటలైజేషన్ రక్షణ వంటి ముఖ్యంశాలపై ఆ దేశ ప్రధాని అనుర కుమార్ దిశ నాయకే తో ఈరోజు విస్తృత చర్చలు జరుపుతారు. ప్రధానమంత్రి శ్రీలంక పర్యటన సందర్భంగా ఆదేశ క్యాబినెట్ మంత్రులు , పలువురు ప్రముఖ నాయకులు , బండారు నాయకే ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనూర కుమార్ దిశనాయికే ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ దేశాన్ని పర్యటిస్తున్న తొలి విదేశీ నేత నరేంద్ర మోదీ కావటం విశేషం.

**NSD**

**PRESIDENT DROUPADI MURMU**

దేశంలో విదేశీయుల ప్రవేశం, వలస, స్థిర నివాసాలకు సంబంధించిన బిల్లు 2025 కు రాష్ట్రపతి తన సమ్మతి తెలిపారు. 1920 పాస్పోర్ట్ చట్టం , 1939 విదేశీయుల నమోదు చట్టం 1946 విదేశీయుల చట్టం, 2000 ఇమ్మిగ్రేషన్ చట్టాలను రద్దు చేసి , దేశంలో విదేశీయుల ప్రవేశం , నివాసాలను క్రమబద్ధం చేస్తుంది. ఆవిరి బాయిలర్ల పేలుడు ప్రమాదాలను నివారిస్తూ ప్రాణాలకు భద్రతనిచ్చే దిశగా బాయిలర్ల క్రమబద్ధీకరణ లక్ష్యంతో చేసిన 2024 బాయిలర్ల చట్టాన్ని కూడా రాష్ట్రపతి ఆమోదించారు.

**NSD**

**AMIT SHAH BASTAR PANDUM FESTIVAL**

చత్తీస్గఢ్లోని బస్తర్ డివిజన్లో దంతెవాడ జిల్లాలో బస్తర్ పండుమ్ ఉత్సవం ముగింపు కార్యక్రమానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా రోజు హాజరవుతారు. చత్తీస్ఘడ్ లో రెండు రోజుల పాటు పర్యటించేందుకు అమిత్ షా నిన్న సాయంత్రం రాయపూర్ చేరుకున్నారు . నక్సలైట్ వ్యతిరేక కార్యకలాపాలపై అమిత్ షా ఈరోజు రాయిపూర్ లో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు . కేంద్ర హోంమంత్రి బస్టర్ పాండుం ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు . సుసంపన్నమైన గిరిజన కళలు, సంస్కృతి సంప్రదాయాలను గురించి స్మరించుకునేందుకు ఈ ఉత్సవం నిర్వహిస్తున్నారు

**NSD**

**SONOWAL-MARITIME WALKATHON:**

సముద్ర అవగాహన walkathon ను కేంద్ర మంత్రి సర్బానంద్ సోనోవాల్ ఈరోజు న్యూఢిల్లీలో జెండా ఊపి ప్రారంభించారు . 62వ జాతీయ సముద్రయాన దినోత్సవం సందర్భంగా ఈరోజు ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు దేశంలో ప్రతి పౌరుడు కృషి చేయాలని తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు . ప్రపంచంలోనే అతి పెద్ద సముద్ర శక్తిగా భారత్ ఆవిర్భవించాలంటే యువజనులు కీలకమైన కృషి చేయాలని ఆయన అన్నారు .

భారత సముద్రయానం మన దేశ అర్ధ వ్యవస్థకు ఉన్న మూలాల్లో ముఖ్యమైనదని అనేక శతాబ్దాల ఘన చరిత్ర కల రంగమని ఆయన చెప్పారు.

**BYTE- SONOWAL**

**NSD**

**PM-MARITIME DAY**:

ఈరోజు జాతీయ సముద్రయాన దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు భారత్ సుసంపన్నమైన సముద్ర చరిత్రను గుర్తు చేసుకున్నారు . సోషల్ మీడియాలో ఒక వీడియో షేర్ చేస్తూ ఆయన జాతి నిర్మాణంలో సముద్ర రంగం పోషించిన పాత్ర గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రభుత్వం సముద్రయాన రంగాన్ని పటిష్టం చేసే చర్యలు కొనసాగిస్తుందని భారత ప్రగతి కోసం రేవుల బలోపేతం కోసం కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**NSD**

**GOYAL:**

సృజనాత్మకత సాంకేతిక పరిజ్ఞానం చోధక శక్తిగా అభివృద్ధి సాధిస్తూ భౌగోళిక వేదిక పైన మన దేశం నాయకత్వ పాత్ర పోషించాలని మాణిక్య పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ తెలియజేశారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో అంకుర పరిశ్రమల మహా కుంభ రెండవ సంచికలో మాట్లాడుతూ ఆయన దేశం సృజనాత్మక రంగంలో గణనీయమైన ప్రగతి సాధిస్తుందని త్వరలోనే భౌగోళిక వేదికపై ఒక ప్రభావశీలమైన స్థానం సంపాదించుకుంటుందని చెప్పారు.

**NSD**

**BABU JAGJIVAN RAM**

దేశ మాజి ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనకి ఈరోజు ఘనంగా నివాళులర్పించారు .అణచివేతకి గురైన వర్గాల హక్కుల

కోసం తన జీవితం అంకితం చేశారని అని ఆయన జీవితం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని సోషల్ మీడియాలో మోదీ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని సమత దివస్ గా జరుపుకుంటారు. బాబుజీ గా ప్రేమగా పిలుచుకునే జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడు అణిచివేతకు గురైన వర్గాల ప్రతినిధిగాను విశిష్ట సేవలందించిన కేంద్ర మంత్రిగాను ప్రజాదరణ పొందరు తనదైన స్థానాన్ని దేశ చరిత్రలో సంపాదించుకున్నారు.

**NSD**

IMD:

రానున్న నాలుగు ఐదు రోజుల్లో దేశంలో వాయువ్య ప్రాంతాల్లో తీవ్రమైన వేసవి వేడి నెలకొంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది . రానున్న రెండు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్ లో అక్కడక్కడ వేసవి వేడి నెలకొంటుంది అని కూడా తెలియజేసింది. ఈనెల 9వ తేదీ వరకు ఢిల్లీ హర్యానా, రాజస్థాన్, పశ్చిమ ఉత్తర్ ప్రదేశ్, గుజరాత్ లో వేసవి వేడి కొనసాగుతుంది.

**NSD**

**J&K:PAK INTRUDER SHOT DEAD**:

జమ్మూ కాశ్మీర్లోని జమ్ములో నిన్న రాత్రి అంతర్జాతీయ సరిహద్దు గుండా చొరబడేందుకు ప్రయత్నిస్తున్న పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదిని భద్రత దళాలు కాల్చి చంపాయ ని సరిహద్దు భద్రత దళం పౌర సంబంధాల అధికారి తెలియచేశారు. నిన్న రాత్రి జమ్మూ సరిహద్దు వద్ద అంతర్జాతీయ సరిహద్దు గుండా ఒక దుండగుడు చొరబడేందుకు ప్రయత్నిస్తున్న విషయాన్ని భద్రత దళాలు గమనించాయని ఆరెస్ పుర సెక్టార్లో అబ్దుల్యాన్ సరిహద్దు అవుట్ పోస్ట్ వద్ద అతనిని కాల్చి చంపాయని తెలియజేశారు . దుండగుడిని గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

**NSD**

**CANADA-INDIAN NATIONAL DEATH:**

కెనడాలోని రాక్ ల్యాండ్ ప్రాంతంలో భారత జాతీయుడిని గుర్తు తెలియని దుండగులు కత్తితో పొడిచి చంపినట్లు భారత హై కమిషన్ హతావాలో తెలియజే శారు. ఈ సంఘటన పట్ల సోషల్ మీడియాలో విచారం వ్యక్తం చేస్తూ హై కమిషన్ ఒక అనుమానితుడిని పోలీసులు అరెస్టు చేశారని తెలి పారు. స్థానిక ప్రవేశ భారతీయుల సంఘంతో తాము మాట్లాడుతున్నామని మృతుడి కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని హై కమిషన్ పేర్కొంది.

**NSD**

**DAY IPL CRICKET:**

ఐపీఎల్ క్రికెట్లో చెన్నై సూపర్ కింగ్స్ , ఢిల్లీ క్యాపిటల్స్ తో ఈరోజు చెన్నైలో తలపడుతుంది . మధ్యాహ్నం మూడున్నరకి ఈ మ్యాచ్ జరుగుతుంది . మరొక మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ , పంజాబ్ కింగ్స్ తో చండీగడ్లో తలపడుతుంది . నిన్న రాత్రి లక్నో ఎకాన క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్లో లక్నో సూపర్ జెంట్స్ జట్టు , ముంబై ఇండియన్స్ను 12 పరుగులు తేడాతో ఓడించింది.

**NSD**

Prime Minister Narendra Modi will hold wide-ranging talks with Sri Lankan President Anura Kumara Dissanayake in Colombo today to strengthen bilateral ties, especially in the areas of energy, trade, connectivity, digitalisation and defence. Mr Modi arrived in the Sri Lankan capital last evening for a three-day state visit to the Island Nation. Prime Minister Modi landed in Colombo to a rousing welcome as top ministers from President Dissanayake's cabinet, received him at the Bandaranaike International Airport. Mr Modi is the first foreign Head of the Government to visit Sri Lanka since President Dissanayake assumed office in September last year. He received a ceremonial welcome a short while.

**<><><>**

President Droupadi Murmu has given assent to the Immigration and Foreigners Bill, 2025, which seeks to regulate the immigration, entry, and stay of foreigners in India. This Act repeals the Passport (Entry into India) Act, 1920, the Registration of Foreigners Act, 1939, the Foreigners Act, 1946, and the Immigration (Carriers' Liability) Act, 2000. President Droupadi Murmu has also given assent to the Boilers Bill 2024, which seeks

to regulate boilers and ensure the safety of life and property from the danger of steam boiler explosions. It repeals the century-old Boilers Act of 1923.

**<><><>**

Union Home Minister Amit Shah will attend the closing ceremony of Bastar Pandum festival in Dantewada district of Bastar Division in Chhattisgarh today. Mr Shah reached Raipur last evening on a two-day visit to Chhattisgarh. Mr. Shah will also chair a review meeting in Raipur today on the Anti-Naxal operations. Union Home Minister Amit Shah will attend the closing ceremony of Bastar Pandum in Dantewada today. Bastar Pandum i.e. Bastar Utsav is being organized to revive the rich tribal art and culture of Bastar and bring it in front of the country and abroad.

**<><><>**

Union Minister Sarbananda Sonowal flagged off the Maritime Awareness Walkathon, commemorating the 62nd National Maritime Day in New Delhi today. Addressing the occasion, the Minister said that every citizen of the country must contribute and play their role in making India a developed nation.

**<><><>**

Commerce and Industry Minister Piyush Goyal has emphasized that India is set to emerge as a global leader in innovation and technology-driven growth. Speaking at the second edition of Startup Mahakumbh at Bharat Mandapam in New Delhi, Mr. Goyal highlighted that the country is making significant strides into the world of innovation and will soon make a strong impact on the global stage.

Prime Minister Narendra Modi has paid tributes to the former Deputy Prime Minister of the country Babu Jagjivan Ram on his birth anniversary today. In a social media post, Mr Modi said that Jagjivan Ram's lifelong struggle for the rights of the deprived and the oppressed will always remain a source of inspiration. The birth anniversary of the prominent socialist leader is celebrated as Samata Diwas. Popularly known as 'Babuji', Jagjivan Ram was a freedom fighter, champion of depressed classes, distinguished Union Minister and a great orator.

<><><>

The High Commission of India in Ottawa has confirmed the death of an Indian national due to stabbing in Canada's Rockland area. Expressing

grief over the incident in a social media post, the commission said that one suspect has been arrested by the police. It further assured that it is in close contact with a local community association to provide all possible assistance to the bereaved family.

<><><>

The Meteorological Department has forecast heat wave conditions over parts of northwest India during the next 4 to 5 days. Heat wave conditions are likely to prevail over isolated places in Himachal Pradesh for the next 2 days and in Delhi, Haryana, Rajasthan, West Uttar Pradesh, Punjab and Gujarat till the 9th of this month.

<><><>

In IPL Cricket, two matches will be played today. In the first match, Chennai Super Kings will take on Delhi Capitals at 3.30 pm in Chennai, while Rajasthan Royals will face Punjab Kings at 7.30 pm in Chandigarh. Last night, hosts Lucknow Super Giants defeated Mumbai Indians by 12 runs at Ekana Cricket Stadium.